

2014 డిసెంబర్ 13

భాగ్యవిధాత తో విజయీ ఆత్మ యొక్క సంభాషణ

అవగాహన కు రావలసిన మొదటి విషయము

నేను నా కళ్ళు తెరిచిన మొదటి క్షణం, నేను ఒక ఆత్మ అని భావిస్తాను: నేను మధురమైన ఇంటి నుంచి, ఈ ప్రపంచానికి ప్రకాశం ఇవ్వడానికి వచ్చాను.

నేను ఎవరు?

నేను విజయి ఆత్మను.. ఎందుకంటే నేను విధేయత కలిగిన పిల్లవాడిని. నేను అమృత వేల కూర్చున్న వెంటనే, భాగ్యవిధాత అయిన తండ్రి స్వయం గా వచ్చి నా నుదిటి పై విజయీ తిలకమును దిద్దుతున్నారు.

నేను ఎవరికి చెందుతాను?

బాబా తో ఆత్మ యొక్క సంభాషణ:

మధురమైన బాబా...గుడ్ మోర్నింగ్... నేను పూర్తిగా నా యొక్క శ్రద్ధను మీ మీదే వుంచుతాను. ఎందుకంటే మీ నుంచి కొద్ది సమయం దూరం అవడం వల్ల ఎంతో భాగ్యమును పోగొట్టుకుంటాను. నేను కూర్చున్నప్పుడు ఆత్మాభిమానమనే అగ్ని నాలో వెలుగుతూ వుంటుంది. నా భాగ్యమును తయారు చేయడానికి లక్ష్మి ని సృష్టించిన మిమ్మల్ని అహ్వానిస్తున్నాను.

అత్మతో బాబా సంభాషణ:

మధురమైన పిల్లవాడా..లేచి నాతో కుర్చో... నీవు బాబా ను జ్ఞాపకం చేస్తే, బాబా పదమాల రెట్లు నిన్ను అమృత వేళ జ్ఞాపకం చేస్తారు. బాబా ప్రతి రోజు పరిభ్రమణం చేస్తూ నీ యొక్క జ్ఞాపకానికి రిటర్న్ ఇస్తారు. నీవు ఒక వేళ ఆ సమయం లో నిద్రించినట్లైతే బాబా ఏదైతే ఇస్తున్నారో అవి పొందలేవు (కునుకు తీస్తే కోల్పోతావు...). అందువలన బాబా ద్వారా సహాయాన్ని పొందడానికి పురుషార్థం చేయాలి. అందుకే జాగరూకుడివై వున్నట్లైతే రోజంతటికి కావలసిన పోషణను పొందుతావు.

## ప్రేరణ పొందుట:

నా మనస్సు లో భౌతిక అలోచలను తీసివేసి.. మనస్సును శాంతి సాగరుడైన.. బాబా మీద ఏకాగ్రం చేస్తాను... బాబా నుంచి సేవ కొరకు పవిత్రమైన, ప్రేరణ కలిగించే సంకల్పాలను పొందుతున్నాను.

## బాబా నుంచి వరదానమును పొందుట:

సూక్ష్మ వతనం లో నా ఫరిస్తా స్వరూపాన్ని ధారణ చేస్తున్నాను.. బాబా యొక్క ప్రియమైన, పవిత్రమైన మరియు శక్తివంతమైన దృష్టి ద్వారా నేను వరదానాలను పొందుతున్నాను.

బాబా నా జీవితమునకు అవసరమైన ఆత్మిక శక్తులను నాకు ఇస్తున్నారు. నేను ఈ దైవిశక్తుల ద్వారా ప్రకాశిస్తున్నాను మరియు నా యొక్క స్మృతి యాత్ర, ఏకాగ్రత మరియు భుద్ధి ఎక్కడ కావలంటే అక్కడ ఒక్క సెకండ్ లో స్థిరం చేస్తున్నాను.

## బేహద్ సూక్ష సేవ (చివరి 15 నిమిషాలు..)

నేను పై వరదానాన్ని దాతా గా అయ్యి ఈ ప్రపంచానికి ఇస్తున్నాను. నేను ఈ వరదానాన్ని బాబా నుంచి తీసుకుని ఈ మొత్తం ప్రపంచానికి నా శుభ సంకల్పాల తో బహుమతి రూపము లో ఇస్తున్నాను... నా ఫరిస్తా స్వరూపం లో ఈ భూ ప్రపంచాన్ని చుట్టి వస్తూ అత్మలందరికి ఈ వరదానాన్ని ఇస్తున్నాను.

## విశ్రాంతి తీసుకోవడానికి ముందు:

నేను అందరితో గౌరవంగా ప్రవర్తించానా? అని చెక్ చేసుకుంటున్నాను.. ఒక వేల అలా చేసి వుంటే బాబా కి చెబుతున్నాను... ఏవైనా భౌతిక ఆకర్షణలకు లేదా స్వార్థ ప్రయోజనాలకు లోను కాలేదు

కదా? నేను చేసిన కర్మలను చార్ట్ లో వుంచి 30 నిమిషాల  యోగం ద్వారా ఆ కర్మల యొక్క ప్రభావాన్ని తీసివేస్తున్నాను... నేను శుద్ధమైన హృదయంతో నిద్రిస్తాను.